## మినీ కథలు:

# సూర్యం వచ్చాడు

శాంతి శివప్రసాద్



అప్పుడే కళ్ళు నులుముకుంటూ పక్క మీద నుంచి లేచింది జానకమ్మ ఒక సారి గడియారం వంక చూసి ఉలిక్కి పడింది. ఏడున్నర అయింది. అయితే సూర్యం యివాళ కూడా రాలేదన్నమాట వస్తే యీపాటికి వచ్చేవాడేకదా? ఎప్పుడొచ్చినా ఆరు గంటలకే దిగుతాడు కదా! జానకమ్మ మనస్సులో రకరకాల ఆలోచనలు వాటిని భగ్నం చేస్తూ పైకప్పు మీంచి టప్‌మని జానకమ్మ భుజం మీద రాలింది ఓ వానచినుకు. పాడుముసురు వారం రోజులనుంచి పట్టుకుంది. ఎక్కడ చూసినా తడి.. తడి.. ఇంట్లో వాళ్ళు బయటకు వెళ్ళటానికి వీల్లేదు. ఒకటే వర్షం అందుకే సూర్యం రా ధనుకుంది.

జానకమ్మ గుండెల్లో రాయి పడింది. ఇవాళకూడా సూర్యం రాకపోతే ఇల్లు గడిచేదెట్లా? బియ్యం అయిపోయి నాలుగు రోజులయింది. కూలిపనికి పోదామంటే ఈ ముసురు ఒకటి జిడ్డులాగా పట్టుకుంది. ఏమీ తోచటంలేదు. పిల్లలికి రోజూ పోసున్న గంజి నీళ్ళయినా యివాళ పొయ్యగల్గుతానో లేదో అని దిగులు పడింది జానకమ్మ. ఒక సారి బట్టలు వేసుకునే దండెం మీదకు చూపులు మరల్చింది. వున్న ఒక్కచీరె కట్టుకునేందుకు కూడా వీలేకుండా ముద్దయి వున్నది. అదెప్పటికి ఆరాలో. ఒక్కసారి నిట్టూర్చింది. ఏమైనాగాని సూర్యం వస్తే గాని. ఈ బట్టలబాధ. ఆకలిబాధ తీరేటట్లు లేదు. ఎప్పుడొస్తాడో ఏమిటో చీకటి పడేలోగా రాకపోతాడా అనే ఆశ మిణుకు మిణుకుమంటోంది జానకమ్మ మనసులో. మళ్ళీ ఒకసారి గడియారం వైపు చూసింది. తమ బతుకుల్లాగే అదీ రంగూకాంతికోల్పోతోంది రోజురోజుకూ. ఎప్పుడో తను పనిచేసే యింట్లో బాబుగారు మరోదేశం పోతూ తన భర్తకు యిచ్చిన పాత గడియారం అది. తన భర్త పోతూ పోతూ తన కోసం వదలి వెళ్ళిన ఆస్తి అదీ ఈ పిల్లలూ.

పిల్లలవైపు ఆప్యాయంగా చూసింది జానకమ్మ పిల్లలిదరూ ఛలికి ముడుచుకుని ఒకళ్ళమీద ఒకళ్ళు చేతులు వేసుకొని అందులోనె వెచ్చదనం వెతుక్కుంటూ పడుకున్నారు. నేల చలదనానికి వున్న ఆ ఒక్క దుప్పటిముక్క చల్లగా అయిపోయింది. అయినా దానిమీదే పడుకున్నారు పిల్లలు. అదేదో పట్టుపరుపులా. వాళ్ళకు కనీసం చలినుంచి కూడా రక్షణలేదు ఆకలి బాధ ఒకవైపు. చలిబాధ ఒకవైపు వీటన్నిటినుండి విముక్తి కావాలంటే సూర్యం రావాలి వెయి కళ్ళతో ఎదురు చూస్తోంది జానకమ్మ.

...ర్నాడు పొద్దున్న ఎవరో కుదుపుతున్నట్లుగా వుంటే కళ్ళు నులుముకుంటూ చూసింది జానకమ్మ దేముడ్నే చూసినంత సంతోషమేసింది. సూర్యం వచ్చాడు. సంతోషం పట్టలేకపోయింది. చక్కటి మందహాసంతో జానకమ్మ కళ్ళకు విందు చేస్తూ మబ్బుల్ని పక్కకు తోసూ కిటికీలోంచి తలుపుల్లోంచి లోపలికి ప్రవేశించాడు సూర్యం....అదే సూర్యభగవానుడు!

★

# దాహం

జి. రాజేశ్వరరావు



...డ విపరీతంగా కాస్తున్నాది. నేనూ, నాతోపాటు అడుగులు వేస్తున్న ఈ ముగ్గురు కుర్రకుంకలూ తప్ప వేరెవ్వరూ లెరు రోడ్డు మీద. నీడనిచ్చే చెట్లు కూడా లేవు ముగ్గురూ పసివాళ్ళే. అందరిలో చురుకుతనం ఉంది. భవిష్యత్తు మీద కొండంత ఆశ ఉంది. వీళ్ళకి ప్రేమ చదువు చెప్పాను. ఇప్పుడు పట్నం తీసుకు వెళ్ళి పరీక్ష వ్రాయించి స్కూల్లో చేర్పించాలి, అందుకే ఎండలో ఈ ప్రయాణం.

ముగ్గురూ, నాలికలతడి ఆరి, నీళ్ళకు పరితపిస్తున్నారు. నాకూ దాహం వేస్తున్నా పసివాళ్ళనుచూసి. నా మాట మరచి వాళ్ళను మాటలలో పెట్టి ముందుకు సాగుతున్నాను. దూరాన తాటి మట్టలతో కట్టిన చిన్న పాక కనుపించింది. ఎవరో చలివేంద్రం నడుపుతున్నట్లున్నారు. ఆశగా వెళ్ళాను. ఎవ్వరి జాడ లేదుకానీ బల్లమీద ఒక కూజావుంది. ప్రక్కనే ఒక పెద్ద గ్లాసు కూడావుంది. కూజాను చేత్తో ఎత్తి చూశాను. ఉత్తది కాదు. అదృష్టం.

నాగన్నా! రారా నాయనా అని పిలిచి గ్లాసుడు నీళ్ళు వాడికి ఇచ్చాను. గుట గుట త్రాగి "ఇంకో గ్లాసుడు నీళ్ళు కావాలి మాష్టారూ" అన్నట్లు సౌంజ్ఞచేశాడు. మళ్ళా నింపాను గ్లాసు. నీళ్ళు త్రాగి. "చాలు మాస్టారూ" అన్నాడు. పాపం కుర్ర నాగన్నకు గొంతుక తడిసి మాట పెగిలింది. వెంటనే రాజుగాడు ఉరుకుతూవచ్చి గ్లాసు అందుకుని "నాకండీ మాస్టారూ" అన్నాడు. నీళ్ళు కాస్త అడుక్కి వెళ్ళాయి. నే నెత్తిన బరువులో నీటి బరువుకన్నా కూజా బరువే ఎక్కువ ఉండికుంటుందన విషయం తట్టగానే కాస్త జాగ్రత్త పడి కూజా మెల్లగా వంచుతూ గ్లాసులో పోశాను. బంగారం కంటె ప్రస్తుతం విలువైన ఈ నీళ్ళు క్రింద పడకుండా త్రాగిన గ్లాసు చేత్తో పట్టుకుని అసంతృప్తిగా "ఇంకొంచం కావాలండీ" అన్నాడు రాజు. నేను సంకోచిస్తూ కాసిన్ని పొయ్యబోతూ వుంటే "ఎందు

# నారికేళ ప్రహసనం

అమలాపురం స్నేహితుని పెళ్ళికి వెళ్ళాను. వేసవి అయినప్పటికీ కొబ్బరి చెట్ల ధర్మమా అని వాతావరణంలో అంత తీవ్రత కన్పించలేదు. కాలేజీలో చదివిన తోట మిత్రులందరమూ చాలా కాలం తర్వాత కలుసుకున్నామేమో గత స్మృతులనెమరువేసుకుంటూ ఈ మధ్యకాలం



లోని అనుభవాలను కథలుగా చెప్పుకున్నాము. పది సంవత్సరాలక్రితం నాకు ప్రోత్సాహమిచ్చి, మొట్టమొదటిసారిగా నాచేత ఇంద్రజాలం ప్రదర్శింపజేసిన మా కాలేజి లెక్చరర్ శ్రీ బంధకవి రామజోగేశ్వరరావుగారు కూడా అదే వివాహానికి రావడం మరొక విశేషం. ఎదుటివారిని క్షణంలో అవగాహన చేసుకుని చిన్న పెద్ద విభేదం లేకుండా అందరితోనూ కలసి పోగల నేర్పు ఆయనకున్న ఆర్ట్సులో ఒక మినీ ఆర్ట్. శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జరిగిన ఆ వివాహం తర్వాత ప్రక్కనే ఉన్న కొబ్బరితోటలో రిసెప్షన్ ఏర్పాటయింది. మేము తా చెట్లనానుకుని బొండాలు త్రాగుతున్నాము. దృష్టి మరల్చకుండా తదేకంగా నావైపే చూస్తున్న మా గురువుగారు "మీలో ఎవరైనా సరే కొబ్బరికాయను దేనితోనూ తాకకుండా పగులగొట్టగలరా" అని అడిగారు. మిత్రులందరూ ఒకరి మొహాలొకరు చూసుకుని పెదవి విరిచారు. ఆయన తన చేతిలోని కొబ్బరికాయ నా చేతిలో వుంచి, చేతిలోనికి కొద్దిగా నీళ్ళు తీసుకుని మంత్రించి కాయపై చల్లారు. అందరూ చూస్తుండగానే నా చేతిలోని కొబ్బరికాయ పగిలిపోయింది. ఆయనకుగల ఈ అపూర్వమైన శక్తిని మిత్రులందరూ ప్రశంసించారు.

కొబ్బరికాయను సున్నపు తేటలో రెండ్రోజులుంచి, ఎండిపోయిన తర్వాత దానిపైన టేబిల్‌సాల్ట్ కలిపిన నీరు చల్లితే వెంటనే పగులుతుంది. ట్రిక్ ఏమిటో తెలియనంతకాలం కొన్ని మ్యాజిక్స్ ఆసక్తికరంగానూ, ఆకర్షణీయంగానూ వుంటాయి. తీరా దాని రహస్యం తెలుసుకుంటే ఓస్ యింతేనా అని అన్పిస్తుంది. కానీ అన్ని

## ఇంద్రజాలం

ట్రిక్స్ యింత తేలిగ్గా ఉంటాయనుకోవడం మాత్రం నిజంకాదు.

—పెమ్మరాజు దినకర్

కలా కొసురుతా రన్నట్లు తన చేత్తో కూజాను అసహనంగా వంచి నిండిన గ్లాసు ఎత్తి గుటగుట త్రాగేశాడు. ఆ ఆత్రుతలో కూజా కాళీ అయినట్లు వాడికి తెలుసో లేదో కానీ, నేను ఆశ్చర్యంలోంచి తేరుకునే సరికి నా మతి పోయినట్లయింది. రాముడు నావంకా, కాళీ కూజా వంకా వెర్రిగా చూశాడు. ఎండిన పెదవులు నాలుకతో తడుపుకుంటూ.

పరీక్షకు వేళ కావస్తోంది. ఇప్పుడు వచ్చినంత దూరం ఇంకా వెళ్ళాలి. "రాముడూ నువ్వూకూడా త్రాగుదువుగాని రా నాన్నా కాస్త ఓపిక పట్టు. దారిలో బావి ఉన్నట్లు జ్ఞాపకం" అన్నాను. దగ్గరలో ఏ బావీ లేదని తెల్సినా ఆశతో నడిపించక తప్పదు. "రాముడూ మీ తాతగారి తోటలో ఎటువంటి బావి వుండేదనుకున్నావు. అందులోవి నీళ్ళు కాదు లేత కొబ్బరిపాలు. అయినా నీకేంతెలుసు నా బాధ సంగానీ, మీ నాన్న అమ్మేశాడు" అన్నాను. ఏదోమాటలలో పెట్టి నడిపించాలన్న తాపత్రయంతో. నావంక విచిత్రంగా చూశాడు రాముడు. నోట మాటరాలేదు. కానీ వాడి కళ్ళలో జవాబు చెప్పలేని క్లిష్ట ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి. "నాకుదాహం; కావలసింది నీరు" అన్నట్లు చూశాడు నావంక. తోట ఇదరి వేపు చూశాడు ఆసూయగా. ఆ ఇద్దరూ దాహం తీరి కాస్త స్థిమితపడ్డారు. కాని తోటవాడి దాహం ఊహించేటంత వయసుకాదు వాళ్ళది. "అందరి దప్పికా తీర్చే బావికానీ వాగుకానీ వుంటే ఎంత తృప్తిగా వుండేది నా మనసుకు" అనుకుంటూ, రాముడి కళ్ళలోకి చూడలేక దూరంగా కనిపిస్తున్న ఎండమావులవేపు చూపు త్రిప్పుకుంటూ నీరసంగా ముందుకు నడిచాను. ★

